


2లో..

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

- అవి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 195
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
మే 03, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




# ఫు(గు)డ్డు లెక్కల గోల్‌మాల్

## సర్కార్ ఖజానా స్వాహా

- రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం
- భారీగా ఫైళ్ళ స్వాధీనం
- విదేశీ టూర్ లో ప్రధాన నిందితుడు
- ఫస్ట్ ఎవిడెన్స్ తోనే సీనియర్ గెజిటెడ్ అధికారి సస్పెన్షన్
- మరో ముగ్గురు సొంత శాఖకు బదిలీ
- అక్రమ తంతులో అందరూ ఘనాపాటీలే



(సామల సూర్యప్రకాశ్, వరంగల్ వాయిస్ ప్రతినిధి) అవినీతి అధికారుల సాక్షిగా సర్కార్ ఖజానాకు భారీగా గండి పడింది. విధులు మరచి నిధులు భోంచేశారు. సంక్షేమం మాటున స్వాహా పర్వానికి శ్రీకారం చుట్టి ఫుడ్ లెక్కల గోల్ మాల్ కు తెర తీశారు. 'గుడ్లు' మాయం చేసిన వారే గుడ్లు తేలేశారన్న స్పష్టమైన ఆధారాలు లభించడంతో అంతా ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. ఇటు జిల్లా కలెక్టరేట్.. అటు రాజధాని అధికారుల కనుసన్నల్లోనే సాగిన అక్రమార్కుల అవినీతి భాగోతం అన్ని స్థాయిల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. నిత్యం ఇదే తంతుగా మారిన అవినీతి ప్రకంపనల సునామీలో అమాయకులు సైతం బలయ్యే ప్రమాదం ఏర్పడిందన్న స్పష్టమైన సంకేతాలు బహిర్గతమయ్యాయి. అందరూ ఘనాపాటీలే అయినా పర్సంటేజీల గణాంకాల్లో తేడాలొచ్చాయేమో గానీ.. ఒక్కసారిగా విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగి ఆకస్మిక తనిఖీలు చేపట్టడం సంచలనం కలిగిస్తోంది. ఈ మేరకు కీలక ఫైళ్ళు స్వాధీనం చేసుకోవడం.. ఫస్ట్ ఎవిడెన్స్ తోనే.. ఒక సీనియర్ గెజిటెడ్ అధికారిపై సస్పెన్షన్ వేటు వేయడం.. మరో ముగ్గురు ఉన్నత స్థాయి అధికారులకు షాక్ ఇచ్చేలా సొంత గూటికి పంపే రీతిలో హడావుడి ఆదేశాలు జారీ చేయడం కలకలం రేపుతోంది. ఇందులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న గెజిటెడ్ ప్రభుత్వ ఉన్నత సంక్షేమ అధికారి విదేశీ పర్యటనలో బిజీగా ఉండడం.. కనీసం ఆయనకు తెలియకుండానే ఆ శాఖ కార్యాలయ ఫైళ్ళను ఎత్తుకెళ్లి మరీ విజిలెన్స్ బృందాలు తమ సాక్ష్యాధారాలతో సరిపోల్చుకోవడం.. అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. స్వయంగా రాష్ట్ర రాజధానికి చెందిన ప్రభుత్వ కీలక శాఖాధిపతి అయిన ఓ మహిళా ఐఏఎస్ జోక్యం చేసుకుని 'కొరడా' ఝులిపించడంతో అవినీతి బోజ్యాధికారులు అన్నీ వదిలేసి ఇంటి దారి పట్టడం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది.

వివరాలు2లో..

8లో..



## జూన్ లో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు

- ఎంపీ రవిచంద్ర నివాసంలో సన్నాహక సమావేశం

8లో..



## రెండేళ్లలో దేవాదుల పూర్తి చేస్తాం

- నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తాం
- మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

## నిఘా నీడలో 'నీట్'

4న ప్రవేశ పరీక్ష

8లో..



# ఫు(గు)డ్డు లెక్కల.. గోల్ మాల్



- సర్కార్ ఖజానా స్వాహా
- రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం
- భారీగా ఫైళ్ళ స్వాధీనం
- విదేశీ టూర్ లో ప్రధాన నిందితుడు
- ఫస్ట్ ఎవిడెన్స్ తోనే సీనియర్ గెజిటెడ్ అధికారి సస్పెన్షన్
- మరో ముగ్గురు సొంత శాఖకు బదిలీ
- అక్రమ తంతులో అందరూ ఘనాపాటీలే

తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ శాఖ పరిధిలో చారిత్రక వరంగల్ ప్రధాన కేంద్రంగా అన్ని జిల్లాలకు విస్తరించి, ఒక పథకం ప్రకారం సాగిన అవినీతి, అక్రమాలపై వరంగల్ వాయిస్ ప్రతినిధి విభిన్న కోణాల్లో పరిశోధన జరిపి అందిస్తున్న ప్రత్యేక ఆధారాల ఈ కథనంలో పలు ఆసక్తికర అంశాలు బహిర్గతమయ్యాయి. సంక్షేమం మాటున ప్రభుత్వ సంపద హరించుకుపోతున్నా ఇప్పటివరకూ పట్టించుకునే నాధులే కరువవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సందర్భంగా లభించిన ఆధారాల్లోకి వెళితే... సంక్షేమశాఖ పరిధిలోని బడుగు, బలహీన వర్గాల కుటుంబాల జీవన స్థితిగతుల్లో మార్పు తెచ్చేందుకు వారి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే దిశలో ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాలయాలు అన్ని స్థాయిల్లో పెద్ద ఎత్తున ఏర్పాటై ఇటు విద్య అందిస్తూ.. అటు వసతి, బోజన సదుపాయాలను ప్రభుత్వ నిధులతోనే అందిస్తున్నారు. ఇదే అక్రమార్కుల పాలిట వరంగా మారింది. రోజూ అందించాల్సిన ఆహారం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అందించాలి. దీనికోసం ప్రత్యేకంగా మెనూ సైతం ఎంపిక చేసి ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే ఎక్కడా ఆ నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తడం సంచలనం కలిగిస్తోంది. ఈ మేరకు ప్రభుత్వంలోని సీనియర్ ఉన్నతాధికారుల బృందమే రంగంలోకి దిగి రహస్య విచారణ చేపట్టినట్టు స్పష్టమైన ఆధారాలు చిక్కాయి. విదార్థులకు అందించే పోషకాహారం మాట పక్కనబెట్టి నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నట్టు తేలింది. ఇలా.. తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న అక్రమార్కుల చీకటి బాగోతానికి చెక్ పెట్టేలా ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారి స్వయంగా నడుం బిగించారు.

### తాజా బాగోతం..

తొలుత మోడల్ గా తీసుకున్న వరంగల్ కేంద్రం పైనే దృష్టి పెట్టిన ప్రభుత్వం అత్యంత రహస్యంగా వివరాలు సేకరించింది. అంతే.. పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. పౌష్టికాహారంలో కీలకమైన 'కోడిగుడ్లు' కూడా స్వాహా అయ్యాయి. అంతేకాదు.. విద్యార్థుల సంఖ్యకు... రోజూ పంపుతున్న ప్రభుత్వ రికార్డుల లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం బహిర్గతం అయింది. ఇది చూసి నివ్వెరపోయిన రాజధాని బృందం అన్ని వసతి గృహాల తనిఖీలు చేపట్టాలన్న ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. ఒక్కొక్కటిగా మరిన్ని అవకతవకలు వెలుగు చూశాయి. వరుసగా అన్ని గణాంకాలు పొంతన లేకపోవడం.. విద్యార్థుల సంఖ్యకు తోడు.. నకిలీ, నాసిరకం పదార్థాల సరఫరా.. కుళ్ళిపోయిన పండ్లు, కూరగాయలు వెలుగు చూడడం నివ్వెరపరిచింది. ఇలా ఒక్క వసతి గృహంలోనే ప్రతినెలా భారీగా నిధుల స్వాహాను అధికారికంగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతస్థాయి బృందం నిర్ణయించడం కలకలం రేపింది.

### రంగంలోకి విజిలెన్స్..

తొలుత అధికారులకు లభించిన వివరాలను సరిపోల్చుకునేందుకు విజిలెన్స్ బృందాలు రంగంలోకి దిగాయి. దీంతో.. వరంగల్ లో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా సాగాయి. ఇలా.. ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరులోనే వరుస దాడులు జరిగినా అవి బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. అమితే అందులో కీలక సమాచారం దొరికినట్టు ప్రచారం జరుగుతోంది. అక్రమార్కుల అవినీతి చిట్టాను బహిర్గతపరచే ఫైళ్ళను మూటకట్టి మరీ వరంగల్ నుంచి హైదరాబాద్ కు తరలించిన ఆధారాలు ఉన్నాయి. వాటన్నిటినీ క్రోడీకరించిన ఉన్నతాధికారుల బృందం అవినీతి అధికారులపై చర్యలకు సిఫారసు చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితికి వసతి గృహాల రికార్డులకు మధ్య భారీ వ్యత్యాసాన్ని అధికారికంగా గుర్తించడం సంక్షేమ శాఖలో ప్రకంపనలు సృష్టించింది.

### ఏప్రిల్ 30 నే ముహూర్తం..

తొలుత వరంగల్ లో విజిలెన్స్ బృందాలకు లభించిన కీలక ఆధారాలను విశ్లేషించిన రాజధాని ఉన్నతాధికారులు బాధ్యులను శిక్షించాలని నాలుగు రోజుల క్రితం..అంటే, ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీనే నిర్ణయించినట్టు స్పష్టమైన ఆధారాలు లభించాయి. భారీగా నిధులు స్వాహా చేసినవారు ఎంతటి స్థాయిలో ఉన్నా విడిచి పెట్ట రాదన్న నిర్ణయం ఉన్నత స్థాయిలో తీసుకోవడం సంచలనం కలిగించింది. దీనికి అనుగుణంగా తెరవెనుక పావులు చకచకా కదిలాయి. అంతే.. ఒక్కొక్క 'అధికారిక వికెట్ ' పడి ఇంటి దారిపట్టే దుస్థితి సంక్షేమ శాఖలో నెలకొనడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

### ఆస్ట్రేలియా అధికారి అవుట్...!!

ఇప్పటికే విదేశీ టూర్ లో ఉన్న ఉన్నతాధికారులను కూడా ఈ అవినీతి బాగోతంలో భాగస్వాములైతే విడిచిపెట్టరాదన్న ఆదేశాలు జారీ కావడం విశేషం. దీనికి అనుగుణంగా వ్యక్తిగత సెలవుపై ఈ నెల అంటే, మే 1 వ తేదీన ఆస్ట్రేలియా విమానం ఎక్కిన గెజిటెడ్ అధికారిపై వేటు పడింది. ఆయా ఆదేశాలను అధికారికంగా హైదరాబాద్ ఉన్నతాధికారి రూపొందించి వరంగల్ కు పంపడం.. ఇక్కడి నుంచి ఆస్ట్రేలియాకు చేరవేయడం ఈ పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తోంది.

### అదేబాటలో మరో ముగ్గురు..

అసలేం జరుగుతుందో.. తెరవెనుక ఏమైందో.. ఎంత మాత్రం అర్థం కాని అధికారులకు 'స్థానచలనం' కలిగించే ఉత్తర్వులు వరుసగా వస్తుండడం వరంగల్ ప్రభుత్వ వర్గాల్లో శనివారం ఆసక్తికర చర్చకు దారి తీసింది. మరో ముగ్గురిని వరంగల్ నుంచి పంపించి వేసేందుకు సంక్షేమ శాఖ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు రావడం భ్రష్టు పట్టిన అవినీతి, అక్రమాలకు పరాకాష్టగా మారిందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తిలేదు. ముగ్గురు సీనియర్లలో ఒక మహిళ అధికారి కూడా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు. తామేం చేశామో కనీసం చెప్పుకునే అవకాశం కూడా లేకుండా నేరుగా ఉత్తర్వులు వెలువడడం ఉద్యోగ వర్గాల్లో కలవరాన్ని కలిగించింది.

### రాజధాని టూ ఓరుగల్లుకు.....

ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్ అధికారి, సంక్షేమ శాఖ వసతి గృహాల నిర్వహణ రాష్ట్ర అధిపతి సీతాలక్ష్మి అధికారికంగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆ శాఖలో పనిచేస్తున్న వరంగల్ సంస్థ హెడ్ రామ్మోహన్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఏప్రిల్ 30 వ తేదీన జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో అవకతవకలను స్పష్టం చేయడమే కాకుండా దీనికి బాధ్యులుగా ఆ అధికారిని సస్పెండ్ చేసి మరిన్ని వివరాల అన్వేషణకు శ్రీకారం చుట్టడం సంచలనం కలిగిస్తోంది. ఆయా ఆదేశాలు మే 1, 2 వ తేదీల్లో ఇక్కడికి చేరడం.. అదే బాటలో మరిన్ని ఉత్తర్వుల ప్రక్రియ కొనసాగుతుండడంతో ఏ క్షణాన ఎవరిపై వేటు పడుతుందోనన్న ఆందోళన సంక్షేమ వసతి గృహాల ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో సర్వత్రా నెలకొంది.

### వరంగల్ టూ ఖమ్మం మతలబిదే...

సంక్షేమ శాఖలో పని చేస్తున్న వరంగల్ అధికారులకు స్థానచలనం తప్పని పరిస్థితి ఏర్పడింది. మహిళతో సహా మరో ఇద్దరు సీనియర్లపై వేటు వేస్తూ మే నెల మొదటి వారంలోనే అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇలా వరంగల్ సంక్షేమ వసతిగృహాల విభాగం నుంచి ఖమ్మంకు అర్ధాంతరంగా పంపిన వారిలో ఒకరిని అదే జిల్లా గుండాల ప్రాంతానికి.. మరొకరిని కొత్తగూడెంకు.. ఇంకొకరిని ఖమ్మంకు ఆకస్మికంగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం వరుస ప్రకంపనలకు ఆజ్యం పోయినట్లైంది. ఒక్క వరంగల్, ఖమ్మం జిల్లాలకే పరిమితం కాకుండా తెలంగాణ ప్రాంతంలోని మరెన్ని జిల్లాలకు విస్తరించి.. ఈ అవినీతి సర్పం బుసలు కొట్టి మరీ.. మరెందరు అక్రమార్కులపై కా(వే)టు వేస్తుందో వేచి చూడాల్సిందే..!!

## రంగనాయక సాగర్ లో ఇద్దరు గల్లంతు

- ఒకరి మృతదేహం లభ్యం
- వరంగల్ ఎల్బీనగర్ వాసులుగా గుర్తింపు



**వరంగల్ వాయిస్, సిద్ధిపేట :** సిద్ధిపేట జిల్లా రంగనాయక సాగర్ రిజర్వాయర్ వద్ద విషాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు వరంగల్ జిల్లా ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన యాకుబ్ బాబా, యజాజి అలీ చెందిన రెండు కుటుంబాలు హైదరాబాద్ వెళ్తూ మధ్యాహ్నం 3 గంటల సమయంలో రంగనాయక సాగర్ కు చేరుకున్నారు. ఈ క్రమంలో కుటుంబ సమేతంగా ఈత కొడుతుండగా యాకుబ్ బాబా కూతురు మెహరాజ్ (13), యజాజి అలీ కొడుకు అర్బాజ్ (15) ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న పోలీస్, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సాయంతో వెతకగా మెహరాజ్ మృతదేహం లభించింది. అర్బాజ్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గోవిందరాజుల గుట్ట భూములపై సర్వే

**హాజరైన అడ్వకేట్లు, దేవాదాయ శాఖ అధికారులు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలో ప్రసిద్ధిగాంచిన గోవింద రాజుల స్వామి, గోవిందరాజుల గుట్టకు చెందిన భూములను శనివారం సర్వే చేశారు. సర్వే నెంబర్ 15/2లోని 1.36 ఎకరాల భూమి అన్యాక్రాంతం కావడంపై కోర్టులో కేసు నడుస్తోంది. ఈ మేరకు అడ్వకేట్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం అడ్వకేట్లు టి.కన్నాకుమారి, రవి కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునిత, వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్ కుమార్, సర్వేయర్ పి.అనిల్ కుమార్, వివిద దేవాలయాల కార్య నిర్వహణాధికారులు ప్రసాద్, వెంకటయ్య, రత్నాకర్ రెడ్డి వివిధ దేవాలయాల సిబ్బంది పాల్గొన్నారు. స్థానికుల వాగ్మూలాన్ని వారు స్వీకరించారు.





## ఎర్లీ బర్డ్ ను సద్వినియోగం చేసుకోండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎర్లీ బర్డ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ వరకు పొడిగించినందున ప్రాపర్టీదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి, 5 శాతం రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్) వసూళ్లు, హీట్ వేవ్ పై సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జొనా, ఉప కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్, డీఎఫ్ఓ శంకర్ లింగం, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి క్రైం:** వరంగల్ మహానగరంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం. రంజీత్ కుమార్ తన సిబ్బందితో కలిసి, ఫుడ్ సేఫ్టీ అధికారుల సమక్షంలో హన్మకొండలోని గోలి కుమార స్వామి నిర్వహిస్తున్న "అను మార్కెటింగ్" ఐస్ క్రీమ్ తయారీ, డిస్ట్రిబ్యూషన్ షాపులో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో, ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా తయారు చేసిన, ఎక్స్పైరీ తేదీలు ముద్రించని, పాడైపోయిన దాదాపు మూడు రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 48,000గా అంచనా వేయబడింది. హనుమకొండకు చెందిన గోలి కుమార స్వామి షాపులో స్వాధీనం చేసిన వస్తువులతో పాటు తదుపరి చర్యల కోసం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు.

### వ్యాపారులకు పోలీసుల హెచ్చరిక..

కాలం చెల్లిన, అపరిశుభ్ర ఆహార పదార్థాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నకిలీ బ్రాండ్లకు మార్పులు చేసి విక్రయించే వారిపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.వేణు గోపాల్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారని ప్రధానోపాధ్యాయుడు బండి నరసింహారావు తెలిపారు. శనివారం స్కూల్ అవరణంలో జరిగిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో అత్యంత మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయల నగదు ప్రోత్సాహ బహుమతుల అందించారు. స్కూల్ నుంచి 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వారిలో 85 మంది 98 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో 80 మంది ప్రథమ శ్రేణి, నలుగురు ద్వితీయ శ్రేణి, ఒక్కరు తృతీయ శ్రేణిలో ఉత్తర్ణత సాధించి రికార్డు సృష్టించారన్నారు. షేక్ ఆఫ్రోజ్ సన 527, సయ్యద్ సన 526, బి.అక్షయ మున్నా512 మార్కులతో స్కూల్ టాపర్లు నిలిచారని వివరించారు. ఎనిమిది మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం టీచర్లకు గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల కష్టం, తమ ఉపాధ్యాయుల బోధన, వారిపై తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో పాటు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్, జిల్లా విద్యాధికారి



డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి మార్గ దర్శకత్వంలో ఈ విజయాన్ని అందుకున్నామన్నారు. పిల్లలను ప్రైవేట్ పాఠశాల చదివించి ఆర్థిక ఇబ్బందులు గురి కాకుండ నాణ్యమైన విద్యా, మౌళిక సదుపాయలు, సౌకర్యాలు, రుచికర భోజనం, ల్యాబ్, ఆటలు అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తల్లిదండ్రులను కోరారు. అప్పిరెడ్డి, సాహెబ్ అలీ, సీతారాములు, గ్రేస్, అనిత, సమిత, వసంత, అమీన తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఆర్చి నిర్మాణానికి స్థల పరిశీలన



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణానికి శనివారం స్థలాన్ని పరిశీలించారు. హైదారాబాద్ కు చెందిన డాక్టర్ ఏడునూతుల సీతా రాంరెడ్డి ఆర్చి నిర్మాణానికి ముందుకు వచ్చారు. కాగా, తమిళనాడుకు చెందిన శిల్పి సుబ్రహ్మణ్యంతో అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ మా తాత సీతారాం రెడ్డి తన భూమిలో విగ్రహాలు లభించడంతో స్వాతంత్ర్యం పూర్వం వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారన్నారు. వారి పేరును నిలబెట్టేలా అంచలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆర్చి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త అర్చకులు సురేష్ ఆచార్యులు, ఆలయ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల రమేష్, ధర్మకర్త అశోక్ రెడ్డి, గ్రామస్తులు ఏనుగు జనార్దన్ రెడ్డి, పొద్దుటూరి వెంకట్ రెడ్డి, వాకిటి సురేందర్ రెడ్డి, అనుష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి దుర్గా మాత ఉత్సవాలు

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** హైదరాబాదు-వరంగల్ జాతీయ రహదారిపై గల రఘునాథపల్లి మండల కేంద్రంలో దుర్గామాత మూడవ వార్షికోత్సవ పండుగను ఆదివారం నుంచి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాలను కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రారంభంలో పండుగ జరుగుతుందా లేదా అనే సందేహాలు చిరు వ్యాపారులలో చోటు చేసుకున్నాయి. వారికి భయాందోళనలు కలగకుండా చూసేందుకు, కమిటీ ఆధ్వర్యంలో పోలీసులు –స్థానిక సీఐ ఎడబెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ శనివారం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలంటూ సూచనలు చేశారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మరుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ లాంటి నాయకులు రాజకీయాలకు అతీతంగా సహకరించారు. వారంతా గత వారం రోజులుగా గ్రామస్థులతో కలిసి పండుగ విజయవంతం కావడానికి కృషి చేశారు. పండుగ కార్యక్రమాలు



ఆదివారం నుంచి గురువారం వరకు కొనసాగనున్నాయి. ఆదివారం బొడ్రాయికి నీళ్లు పోయడం, సోమవారం ఎల్లమ్మ దేవతకు పుట్ట కమ్మడం, మంగళవారం ఎల్లమ్మ, జమదాగ్నిల లగ్గం, అనంతరం బోనాల, బుధవారం శ్రీ దుర్గామాత బోనాల నిర్వహించబడతాయి. గురువారం చివరిరోజు దుర్గామాతకు బలి కార్యక్రమంతో ఉత్సవం ముగియనుంది. ఈ ఉత్సవాల ఏర్పాట్లలో కమిటీ సభ్యులు పోకల శివకుమార్, భాష్మియా, పోరెడ్డి రాఘవ రెడ్డి, రాములు, వెంకట్ రెడ్డి, గుండా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** జమ్మికుంట మండలానికి కొత్త తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్. రాజును శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, దాడ్వాయిల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ, తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించే రైతులు,యు ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా వెంటనే పరిష్కరించేందుకు తహసీల్దార్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ శ్యాం కుమార్, కందాల తిరుపతి, అర్థిదారులు మర్రి రాంరెడ్డి, ఎగిత అశోక్, మర్రి తిరుపతి, గుత్తి కుమార్, గౌడ్ శ్రీనివాస్, కొండారి రవీందర్, సతీష్, శ్రీనివాస్, మోహన్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎంసీ చైర్ పర్సన్ పెళ్లిరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా, జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి షాబొద్దీన్, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా పాల్గొన్నారు. అలాగే, అర్తిదారుల, హమాలీ మరియు దాడువైల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొడ్డ శ్యామ్ కుమార్, కందాల తిరుపతి, అర్తిదారులు మర్రి రాంరెడ్డి, ఎగిత అశోక్, మర్రి తిరుపతి, గుత్తి కుమార్ గౌడ్, శ్రీనివాస్, కొడారి రవీందర్, సతీష్, శ్రీనివాస్ మోహన్, పాపిరెడ్డి పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, సీనియర్ నాయకుడు అంబాల రాజు, యువజన కాంగ్రెస్ మడిపల్లి శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలో శనివారం బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పర్వతరాజు రాజు, కాంగ్రెస్ నాయకుడు బరుపట్ల కిరీటి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ తదితరులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, హిందూ సామ్రాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ అలుపెరుగని పోరాటం సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల శంకర్, నాగబండి శివప్రసాద్, కోమాండ్ల చంద్రారెడ్డి, ముదిరాజ్ కుల సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, చిమ్మని దేవరాజు, ఉప్పునూతల శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్, నాగెల్లి స్వామి, కొమ్ముల ప్రభాకర్, మందా రవి, గొట్టిముక్కుల మల్లారెడ్డి, పరికి రాల రాజయ్య, ఏరుకొండ రంజిత్ గౌడ్ తదితర కాంగ్రెస్ శ్రేణులు, బహుజన ఉద్యమకారులు, అంబేద్కర్ వాదులు, మహిళలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ప్రజలు కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని జిల్లా ఆరోగ్య వైద్య అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం నడికూడ మండల కేంద్రం, చర్లపల్లి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ మాసంలో ఆశా కార్యకర్తలు గ్రామ గ్రామాన సస్పెక్ట్ లెప్రసీ కేసులు, తెల్ల మచ్చలు గల వారిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టగా, నేడు ఆ కేసులను పరీక్షించేందుకు జిల్లా స్థాయి అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించి అనుమానాస్పద మచ్చలు గల వారిని పరీక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాగి వర్ణం గల తెల్ల మచ్చలు, స్పర్శ కోల్పోయి మచ్చలపై వెంట్రుకలు రాలిపోవడం, నొప్పి లేకుండా ఉండే వాటిని అనుమానాస్పద లెప్రసీ వ్యాధిగా భావించి గ్రామాలలోని ఆశ, ఏఎన్ఎం, స్థానిక రాయపర్తి పీహెచ్ సీ వైద్యాధికారిణిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని కోరారు. ప్రజలు వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, సంగెం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు రైతుల పంట భూములకు మేలు కలగాలనే ఉద్దేశంతో అమలులోకి వచ్చింది. అయితే ఈ పథకాన్ని కొంతమంది అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంగెం మండలంలో ఎంపీడీఓకు మెమోరాండం అందించిన సందర్భంగా, శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లారుగూడ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గూగులోతు దేవసింగ్ తన అధికారాన్ని తప్పుగా ఉపయోగిస్తున్నాడని ఆరోపించారు. వంజరపల్లి –పల్లారుగూడ గ్రామాల మధ్య ఉన్న ఊర చెరువులో నరేగా పనులు చేస్తూ, ఆ మట్టిని రైతుల పంట భూముల్లో వేసేందుకు బదులుగా వంజరపల్లి గ్రామానికి చెందిన మోర్తల విరాట్ కుమార్ కొత్త ఇంటి నిర్మాణానికి తరలిస్తున్నాడని తెలిపారు. ఇది జాతీయ ఉపాధి హామీ చట్టంలోని నిబంధనలకు విరుద్ధమని, ప్రభుత్వ పథకాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా పథకాన్ని పునఃసరిచాలని కోరారు. రైతు సంఘం నాయకులు సిర్ల రవీందర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఉత్పత్తుల సంత ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో నేరేళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జరిగే గ్రామ భారతి వరంగల్ ఆధ్వర్యంలోని 4వ సేంద్రీయ ఉత్పత్తుల సంతను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మాజీ మేయర్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు ఈ సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎక్క అజిత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ భారతి ప్రతి ఏడూ రైతులకు, వినియోగదారులకు మధ్య నేరుగా సంబంధం ఏర్పడేలా ఈ సంతను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, సేంద్రీయ రైతు చిన్నాల అనిత మాట్లాడుతూ, ప్రకృతి సహజ పద్ధతుల్లో, జంతువుల ఆధారంగా, సేంద్రీయ ఎరువులతో పండించిన నాణ్యమైన పంట ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, హస్తకళ ఉత్పత్తులు, స్వయంగా తయారైన పచ్చళ్లు, ఇతర వస్తువులు ఈ సంతలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. కోశాధికారి బయ్య సారయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతిలో సేకరించిన ముడిపదార్థాలతో తయారైన వస్తువులను ఈ సంతలో ప్రజలకు విక్రయించనున్నట్టు చెప్పారు. త్రి నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ రకమైన సంతలు రైతులను ఉత్సాహపరచడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య

■ నిందితులను కఠినంగా శిక్షించాలి
■ ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గూనిపర్తిలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృతంగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దళిత ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య, మోరే సుభాష్, ముత్యాల వెంకటేష్, గిన్నారపు బాబు,మోర్ జయ, మోరే సౌందర్య, మోరే శ్రీలత పాల్గొన్నారు.

## ఆర్డీవో, ఎంపీడీవోకు అఖిలపక్షం ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై ఆర్డీవో, ఎంపీడీవోలకు శనివారం అఖిలపక్ష ప్రతినిధులు ఫిర్యాదు చేసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, నిజమైన అర్హులకే ఇళ్లు కేటాయిస్తామని, ఆస్తులు ఉన్నవారిని వెరిఫికేషన్ ప్రక్రియలో తొలగిస్తామనీ హామీ ఇచ్చారు. వెరిఫికేషన్ అనంతరం ఎంపికైన వారి వివరాలను గ్రామ పంచాయతీ నోటీసుబోర్డులో ప్రదర్శిస్తామన్నారు. ఆ నోటీసులో అభ్యంతరాలుంటే ప్రజలు తెలియజేయవచ్చని, అలా వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి అర్హత లేనివారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ కమిటీలు అర్హతలేని వ్యక్తులను ఎంపిక చేస్తే, వెరిఫికేషన్ దశలో వారిని తొలగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎండీ యాకూబ్, మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, గ్రామ సీపీఎం కార్యదర్శి మరక సాంబయ్య, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు యర్రం రాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోసంగి భాస్కర్, సీపీఐ నాయకులు నిమ్మల ఐలయ్య, బీజేపీ మండల నాయకులు మరక సందీప్, బీజేపీ గ్రామ శాఖ కార్యదర్శి గోనె మహేష్, ఆవుల వెంకన్న, బాల్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం

■ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు
■ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జి ప్రణవ్



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ, సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి, సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు. గడిచిన కాలంలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధించిందని, ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, భగవాన్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మహిళా పట్టణ, మండల అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లందకుంట, హనుమాన్ దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్, సోషల్ మీడియా ఇంచార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేయి స్తంభాల గుడి పరిసరాలను పరిశీలించిన కుడా చైర్మన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వేసవి సెలవుల సమయంలో భక్తులు, పర్యాటకుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, వేయి స్తంభాల గుడి పరిసర అభివృద్ధిపై కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఉద్దేశించారు. ఈక్రమంలో, శనివారం పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావులతో కలిసి ఆలయం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాన్ని, కుడా గార్డెన్‌ను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పార్కింగ్, మరుగు దొడ్లు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. అలాగే భద్రతా చర్యలపై కూడా సమీక్ష నిర్వహించారు. గతంలో కుడా నిధుల ద్వారా ఆలయ ప్రధాన ద్వారం నుంచి వరంగల్–హనుమకొండ ప్రధాన రహదారి మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని, ఆలయం ప్రధాన ద్వారం ఎదుట రూ. కోటి వ్యయంతో సుందరీకరణ జరిపామని వారు వెల్లడించారు. అదనంగా, చుట్టుపక్కల స్థలాలను సేకరించి, పార్కింగ్ ఏర్పాట్లు, పర్యాటకుల రాకపోకలకు సహకరించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరిశీలన ఫలితంగా, ఓ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. ఇందులో మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకులకు అనుకూలమైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లు మరియు ఆలయం చుట్టూ ప్రాంతాన్ని శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించనున్నట్టు పేర్కొన్నారు.

5

WARANGALVOICE

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, మే 03, 2025

# ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి

- మే 26, 27 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభ
- సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా పోరాటాలకు సీపీఐ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొట్టెపాక రవి అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని, హామీల అమలు కోసం ప్రజలను సమీకరించి పోరాడాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టారని, ఆదానీ కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విపక్ష పార్టీల నాయకులపై సీబీఐ, ఈడీలను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేశారన్నారు. సీపీఐ హనుమకొండ జిల్లా మహాసభ మే 26,27 తేదీలలో హసన్ పర్తిలో జరగబోతున్నాయని, ఈ మహాసభలకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, బాషాబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, మునిగాల భిక్షపతి, మాలోతు శంకర్, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, ఏదునూరి వెంకటరాజం, వేల్పుల సారంగపాణి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మండి బజార్ క్లాత్ అసోసియేషన్ మర్చంట్ యాజమాన్ల తరఫున, సీఐటీయూ ఆధ్వర్యంలో మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సమ్మె నోటీసులు అధ్యక్షులు ఎం.ఏ. రహీంకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ మహబూబ్ పాషా మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను క్రమంగా తుంగలో తొక్కుతున్నదని తీవ్రస్థాయిలో విమర్శించారు. దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్‌గా మలచి, కార్మిక వర్గం కాకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు రూపొందించడాన్ని వారు తప్పుబట్టారు. వారు పేర్కొన్నదాని ప్రకారం, మండి బజార్ ప్రాంతంలోని అనేక షాపుల్లో పనిచేస్తున్న కార్మికులు తక్కువ వేతనాలతో, బోనస్, ఈఎస్ఐ, పీఎఫ్, పని భద్రత వంటి మౌలిక సదుపాయాల లేకుండా పని చేస్తున్నారు. వారిని రోజుకు 12 గంటల పాటు శ్రమింపజేస్తున్నదని, ఇది శ్రమిక హక్కులకు వ్యతిరేకంగా ఉందని తెలిపారు. మే 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు మండి బజార్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘురాం (కార్యదర్శి), ఎం.డి. జాకీర్ (ఉపాధ్యక్షుడు), ఎండీ. మాస్ (ఉపాధ్యక్షుడు), ఎండీ ఎజికల్ (ఖజానాదారు) పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికే గుర్తింపు




- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పార్టీ నిర్మాణాత్మక అభివృద్ధిలో భాగంగా, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకూ న్యాయమైన ప్రాధాన్యం లభిస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి పీసీసీ అబ్జర్వర్లు, జిల్లా పార్టీ ఇంచార్జీలు కె. వినయ్ రెడ్డి, మక్సూద్ అహ్మద్, అలాగే వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, తొలుత జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించామని, త్వరలోనే అన్ని నియోజకవర్గాలలో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. పార్టీకి నిబద్ధతగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, వారికి గౌరవం కల్పించనున్నట్లు చెప్పారు. డివిజన్, బూత్ స్థాయి నాయకులు పార్టీకి బలమైన పునాదులుగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల అవసరాలను తీర్చడంలో ముందుంటుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తూ ప్రజలకు మేలు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇంకా, పార్టీ సంస్థాగత ఇంచార్జీలు కె. వినయ్ రెడ్డి, మక్సూద్ అహ్మద్ మాట్లాడుతూ, బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకూ పార్టీ కేడర్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు యూనిఫార్మ్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హన్మకొండ ప్రజా భవన్ (ఎం.ఎల్.ఏ.) క్యాంపు ఆఫీస్ లో శనివారం హనుమకొండ జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కీతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ కాకతీయ ఆటో యూనియన్ ఆటో డ్రైవర్లకు యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఆటో యూనియన్ నుంచి దేవేందర్ రెడ్డి, రైకంటి రఘు, అంకూష్ అలీ, కుమార్ సయ్యద్ ఘోస్, ఆనంద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు

## డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య



**వరంగల్ వాయిస్, పరకాల:** హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పరకాల పట్టణంలోని పీపీపీ యూనిట్, ఎన్సీడీ క్లినిక్, మెటర్నిటీ యూనిట్, సీహెచ్‌సీలను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవాలన్న ఉద్దేశంతో సిబ్బంది ప్రజలకు చక్కటి అవగాహన కల్పించి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. తదుపరి, డాక్టర్ అప్పయ్య హైపర్ టెన్షన్, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్సీడీ రీ-స్క్రీనింగ్ వివరాలను సమీక్షించారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-3, 2ను సందర్శించిన డాక్టర్ అప్పయ్య, అక్కడ జరుగుతున్న వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం, వేసవికాలంలో ఉష్ణతరంగాలు (హీట్ వేవ్), సన్ స్ట్రోక్ నివారణ చర్యలు, ఓఆర్ఎస్ నిల్వలు, ఎన్సీడీ మందుల స్టాక్‌లను పరిశీలించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇత్తదారు అహ్మద్, డాక్టర్ దివ్య (వైద్యాధికారి-రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం), పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ అపర్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, సిస్టర్లు నాగమణి, వెంకటలక్ష్మి, సునీత, ఎస్. రజిత, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి తాడిశెట్టి శైలజ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నెలవారీ పెన్షన్ మినహా ఇతర బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఉద్యోగులు సేవలో ఉన్నప్పుడు వేసిన పొదుపు సొమ్ము సహా బకాయిలు ఇప్పటికీ అన్‌పెడింగ్‌లోనే ఉన్నాయని, దీనివల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందులో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓ భూపాలపల్లి అధ్యక్షుడు బి.రవి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ (ఐఏఎస్), అదనపు కలెక్టర్ యల్. విజయలక్ష్మి, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు తదితరులు హాజరయ్యారు. శైలజ గారిని శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. అంతేగాక, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు, కోశాధికారి ఉపేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, ఈ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు, భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూర్:** హరిపిరాల గ్రామంలో జరిగిన భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. "జై భీమ్, జై బాపు, జై సమిధాన్" నినాదాలతో పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అహింసా, శాంతి సిద్ధాంతాలను కాపాడేందుకు ఏఐసీసీ ఉద్యమ కార్యచరణ రూపొందించిందని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాల్సిన సమయం ఇది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కార్ రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రజలు మరచిపోవడం లేదని యశస్విని రెడ్డి చెప్పారు. తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్ష రాజ్యాంగ విరుద్ధమని, బీజేపీ పాలనలో ప్రజలు విసిగిపోతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ప్రజలు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఎస్. సంతోష్, నాయకులు మంగళపెల్లి రాంచంద్రయ్య, జినుగా సురేందర్ రెడ్డి, చెవిటి సదాకర్, విజయ్ పాల్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, ముత్తినేని సోమేశ్వర్ రావు, గుండాల నర్సయ్యతో పాటు స్థానిక పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో ఏఐవైఎఫ్‌ది కీలక పాత్ర



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని శివనగర్, వరంగల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన యువజన సంఘం ఏఐవైఎఫ్ యువత కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి, వారి హక్కులను సమర్థంగా రక్షించిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతకు ఓటు హక్కు కల్పించాలన్న డిమాండ్‌తో జరిపిన ఉద్యమాల ఫలితంగా ఈ హక్కు సాధించగలిగామని తెలిపారు. అలాగే మతోన్మాదం, కుల విభజన, సామాజిక అసమానతలపై, బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో ఏఐవైఎఫ్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు యువత సన్నద్ధమవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్, హసీనా, విజయ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణోత్సవానికి కదిలి రండి

## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భద్రకాళి, భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 5 సోమవారం భద్రకాళి ఆలయంలో నిర్వహించనున్న కల్యాణోత్సవానికి పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలి రావాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. శనివారం పోచమ్మమైదాన్ లోని జిల్లా కార్యాలయంలో పద్మశాలి సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులు, పరపతి సంఘ ప్రతినిధులు, చేనేత సొసైటీ సభ్యులు, చేనేత కార్మికులు, కుటుంబ సమేతంగా కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. కల్యాణోత్సవం అనంతరం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఉమ్మడి జిల్లా కో–ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్, కార్యదర్శి గోరంట్ల రాజు, భేతి అశోక్, చిప్ప వెంకటేశ్వర్లు, డీఎస్ మూర్తి, బైరి శ్యామ్, గోసికొండ యాదగిరి, బైరి మురళీకృష్ణ, గుండు కామేశ్వర్, మాటేటి అశోక్, కుమారస్వామి, రమేశ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అనుబంధ పీజీ సెంటర్లలో పొలిటికల్ సైన్స్ కోర్సు ప్రారంభించాలి




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్ వంటి పీజీ సెంటర్లలో ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సును ప్రవేశపెట్టి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, దూర ప్రాంతాల విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్యకు కేయూ పరిశోధక విద్యార్థుల ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. భవిష్యత్ భారత విద్యార్థులకు రాజకీయ శాస్త్ర విద్యను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ వినతిపత్రం కార్యక్రమంలో కేయూ పొలిటికల్ సైన్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థులు డా. మోహన్ రెడ్డి, తాళ్లపెల్లి నరేష్, బి. నరసింహరావు, మాదాసి రమేష్, కె. ప్రసాద్, కల్లేపెల్లి ప్రశాంత్, జి. సురేష్, అంకిళ్ల శంకర్, కవిత, అరుణ, రుబీనా పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం




**వరంగల్ వాయిస్, వరంగల్:** నగరంలోని 28వ డివిజన్‌లోని పిన్నవారి స్ట్రీట్‌లో రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రయాణికులు, స్థానికుల కోసం చల్లటి నీరు అందించేందుకు చలివేంద్రాన్ని కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గందే తలాంక్ భువన్, కొత్తపెల్లి రాజేష్, కళ్యాణ్, ఉపుల అనిల్, తంగేలపెల్లి శ్రీనివాస్, ఇంద్ర, విహారి, అఖిల్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల రుణాలను పూర్తిగా మాఫీ చేయాలి

## తాటిపాముల వెంకట్రాములు డిమాండ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి రుణాలను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల చేనేత శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే రుణ మాఫీ చేయనున్నట్లు తెలిపిన తీర్మానం నేతన్నల పట్ల అన్యాయంగా ఉందని వెంకట్రాములు పేర్కొన్నారు. కార్మికులు అప్పుల భారంతో బతుకుదెరువు సాగిస్తున్న పరిస్థితిలో ఈ నిర్ణయం సరైనదికాదని తెలిపారు. ప్రభుత్వం రుణ మాఫీపై ఎలాంటి పరిమితులు లేకుండా అన్ని రకాల రుణాలను—సహకార సంఘాల రుణాలతో సహా —పూర్తిగా మాఫీ చేసి, తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాక, గత పదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడం, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికలు వాయిదా వేయడం వల్ల సహకార వ్యవస్థ నష్టపోయిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి, పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# హనుమాన్ స్వాములకు అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పద్మాక్షి రోడ్డులోని హనుమద్గిరి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, చందనసేవ, సపోటా పండ్లతో అలంకరణ, అర్చనలు జరిపారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచారి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గందె కృష్ణ (ప్రధాన కార్యదర్శి), కనుకుంట్ల రవికుమార్, కరుదశద్ కుమార్, గంధతి సుధాకర్, సమ్మయ్య, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## సుందరయ్య నగర్‌లో ..

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** 14వ డివిజన్, ఏనుమాముల మార్కెట్ పరిధిలో ఉన్న సుందరయ్య నగర్‌లో మాడిశెట్టి సురేష్, శ్రీవాణి దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ పూజా మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. పూజా కార్యక్రమం గణపతి పూజతో ప్రారంభమై, హనుమాన్ భక్తులు భజనలతో, భక్తి పాటలతో, మాలధారణతో సుందరయ్య నగర్‌ను సందడిగా మార్చారు. పూజా అనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 400 మంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాన్ని మైసమ్మ తల్లి ప్రధాన అర్చకుడు మోతుకూరి సారంగం శాస్త్రి, వేము నూరి రాజ్‌కుమార్ చార్యులు, నరేష్ చార్యులు, పల్నాటి బిక్షపతి శాస్త్రిల ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై, శ్రీరామ నామ సంకీర్తనలతో సుందరయ్య నగర్‌ను ఆధ్యాత్మికతతో నింపారు.



వరంగల్ వాయిస్
సినిమా
శనివారం 03
మే 2025


# ఐటమ్ బాంబ్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వ్రిద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.


# మరోమారు చిరుతో..

## అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడిరది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు– ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు– జరిగితే ఇది చిరు – నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్



ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ–రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడిరచారు. ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రి`లపై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఓకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.





# ప్రేమలో పడ్డ జానులిరి, దిలీప్ దేవ్‌గన్

ప్రముఖ ఫోక్ డ్యాన్సర్ జానులిరి గురించి ఈ నడుమ ఓ విషయం బాగా వైరల్ అవుతోంది. యూట్యూబర్, ఫోక్ సింగర్ అయిన దిలీప్ దేవ్ గన్ తో ప్రేమలో ఉందని.. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నా రంటూ వార్తలు వచ్చాయి. కొన్ని రకాల ట్రోల్స్, మీమ్స్ కూడా వచ్చాయి. దీంతో జానులిరి తీవ్ర ఆవేదనతో వీడియో చేసింది. తనపై ట్రోల్స్ తట్టుకోలేకపోతున్నానని.. చనిపోవాలని ఉందంటూ వీడియోలో ఏడ్చేసింది. ఆ వీడియో సంచలనం రేపుతున్న క్రమంలోనే.. దిలీప్ దేవ్ గన్ వీడియో రిలీజ్ చేశాడు. 'మీరందరూ అనుకున్నట్టు– నేను, జానులిరి పెళ్లి చేసుకోబోతున్నాం. రీసెంట్ గా నేను పెట్టిన పోస్టులో ఉన్నది జానులిరినే' అంటూ తెలిపాడు దిలీప్. మేం ఎలాంటి తప్పు చేయలేదు. మనస్ఫూర్తిగా కలిసి ఉండాలని నిర్ణయించుకున్నాం. అందుకే పెళ్లి చేసుకోబోతున్నాం. త్వరలోనే మా పెళ్లి జరుగుతుంది. మా ఇంట్లో ఒప్పుకున్నారు. వాళ్ల ఇంట్లో కూడా ఒప్పుకున్నారు. మీరు మమ్మల్ని ఎంత ట్రోల్స్, మీమ్స్ చేసినా తట్టుకునే శక్తి మాకు ఉంది. మీ అందరి సపోర్ట్ మాకు ఉంటు–ందని కోరుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చాడు దిలీప్. ఇంకేముంది ఈ వీడియో క్షణాల్లోనే వైరల్ అయిపోతోంది. ఫోక్ ఇండస్ట్రీలో జానులిరి ఎంత ఫేమస్సో.. దిలీప్ కూడా అంతే ఫేమస్. డ్యాన్సర్ గా జానులిరి, సింగర్ గా దిలీప్ చాలా ఫేమస్. దిలీప్ ఛానెల్ లో జానులిరి కొన్ని ఫోక్ సాంగ్స్ కూడా చేసింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమగా మారిందని తెలుస్తోంది. రీసెంట్ గా దిలీప్ ఓ సంచలన పోస్టు పెట్టాడు. అతను ఓ అమ్మాయితో క్లోజ్ గా ఉన్న పిక్ పోస్టు చేశాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించలేదు. అయితే ఆమె జానులిరినే అని అందరూ కనిపెట్టేశారు. అప్పటి నుంచే ఈ రూమర్లు ఎక్కువయ్యాయి. మొత్తానికి వీరిద్దరూ ఒక్కటి అవుతుండటం పెద్ద సంచలనమే రేపుతోంది.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, మే 03, 2025




# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

- అవి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హంటర్ రోడ్డులని సీఎస్సార్ గార్డెన్స్ లో శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమస్థగత నిర్మాణ, సన్నాహక సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పాలనలో పరిష్కరించుకుంటున్నామన్నారు. పేదల కడుపు నింపాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో మందికి చేయూత నిస్తుందన్నారు. వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల మామునూరు ఎయిర్ పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని కావ్య తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ కు లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఎంపీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా అబ్జర్వర్ లు రవిచందర్, అమిర్ అలీ ఖాన్, హనుమకొండ జిల్లా అబ్జర్వర్లు వినయ్ రెడ్డి, అషుఖ్ అహ్మద్, టేస్కాబ్ చైర్మన్ మారినేని రవీందర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# జూన్ లో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు

- ఎంపీ రవిచంద్ర నివాసంలో సన్నాహక సమావేశం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఎన్నికలు జూన్ నెలలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం కాల పరిమితి ఈ నెల 5వ తేదీతో పూర్తవుతుండడంతో సంఘం ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశమయ్యారు. సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూన్ మాసంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీ నారాయణ, ఐఆర్ఎస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేస్తూ, వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ఎన్నికల నిర్వహణకు మున్నూరు కాపు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, నియోజకవర్గ కో–ఆర్డినేటర్లు, మండల శాఖల అధ్యక్షులు, సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సహకరించాల్సిందిగా అపెక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు, వీరమళ్ల ప్రకాష్, సి.విఠల్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మంగళారపు లక్ష్మణ్, ఆకుల రజిత్, ఊసా రఘు, అనిల్ లవంగాల, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్, చందు జనార్ధన్, మరికల్ పోత సుధీర్ కుమార్, ఆవుల రామారావు, బేతి శ్రీధర్, తూము మనోజ్ తదితరులు హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను సంఘం ప్రముఖులు రౌతు కనకయ్య, గాలి అనిల్ కుమార్, తూడి ప్రవీణ్, చల్లా హరిశంకర్ బలపర్చారు. సమావేశంలో 'జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు', 'వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు.

# నిఘా నీడలో 'నీట్'

## 4న ప్రవేశ పరీక్ష



**వరంగల్ వాయిస్, క్రైం :** గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల నిఘా నీడలో నీట్ (యూజీ) పరీక్ష నిర్వహించనున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరుగనున్న ఈ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ శనివారం సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్/(144) సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్ల లోపల ఉన్న అన్నీ జిరాక్స్ షాపులు మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోకి తీసుకురావద్దన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్ధిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1 పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు, వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవన్నారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలన్నారు. పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో దేవాదుల పూర్తి చేస్తాం

- నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తాం
- మంత్రులు ఉత్తమ్, పొంగులేటి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచనని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి దేవన్నపేటలోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించిని వారు త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదుల ప్రాజెక్టు నీరు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే దానికి చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. దేవాదుల ప్యాకెజీ–6పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ధర్మసాగర్ నుంచి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమణి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్, పొంగులేటి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెకట్టును త్వరితగతిన పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. రెండు ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేసి నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. నీటి పారుదల శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. అందులో భాగంగానే రూ.23వేల కోట్ల నిధులను నీటి పారుదల శాఖకు కేటాయించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఐదు లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందుకు అనుగుణంగానే పనులు పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భద్రకాళికి పూజలు..**

వరంగల్ నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మహదాశీర్వచం నిర్వహించి అమ్మవారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత, భద్రకాళి బండ్ పనులను వారు పరిశీలించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com